# కార్యకర్తలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే రెడ్యానాయక్, 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

చిన్నగూడూరు, నవంబర్16 : తనను ఆదరించిన కార్యకర్తలకు అండగా ఉంటానని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండలంలోని ఉగ్గంపల్లిలో మరిపెడ మండలం బోట్యాతండా పరిధిలోని జమ్మికుంటతండాకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధించి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయాయన్నారు. 30 జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గుగులోత్ శ్రీను, వెంకన్న, చంద్రు, ఆలీ, జామ్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యల్లంపేట సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్, బోట్యాతండా ఉపసర్పంచ్ హరిలాల్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారితో రెడ్యానాయక్



రాంభోజీగూడెంలో ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలుకుతున్న స్థానికులు



కోలుకొండలో మంత్రి ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

# కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- **ఆ పార్టీ నేతల మాయమాటలకు మోసపోవద్దు**
- **అధికారంలోకి రాగానే అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు**
- **బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి ఎర్రబెల్లి**

దేవరుప్పుల, నవంబర్ 16 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే 60 ఏళ్లు వెనక్కి వెళ్తామని, పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం దేవరుప్పుల మండలం రామచంద్రాపురం, పెదతండా, చిప్పరాళ్ల బండ తండా, నల్లకుంట తండా, రాంభోజీగూడెం, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చినమడూరు, బంజర గ్రామాల్లో ప్రజలను కలిశారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్‌రావుతో పాటు ఎర్రబెల్లి పాల్గొన్న ఈ ప్రచారంలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు కోలాటాలతో స్వాగతం పలుకగా, భారీ జన సమీకరణ మధ్య ఎర్రబెల్లి రోడ్‌షో నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు పథకం అమలు కాదని, కరెంటు కోతలు తప్పవన్నారు. ధరణిని తీసేస్తే మళ్లీ దళారులు రాజ్యమేలుతరు తప్ప.భూములకు భద్రత ఉండదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలవుతాయని ఎర్రబెల్లి వివరించారు. రైతుబీమా పథకం మాదిరిగా ప్రతి పౌరుడికి బీమా సౌకర్యం అందుతుందన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ను రూ. 400కే అందిస్తామన్నారు.

**పాలకుర్తిని అభివృద్ధి చేశా.. ఆశీర్వంచండి**

తాను తొలిసారి పాలకుర్తి నుంచి గెలిచినప్పుడు ఇక్కడి సమస్యలను చూసి చలించిపోయానని, అనంతరం కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపానని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మంత్రినైనా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించానని, కరోనా కష్ట కాలంలో సాయం చేశానని గుర్తు చేశారు. నియోజకవర్గానికి 10 వేల ఇండ్లు మంజూరు చేయాలని ఇప్పటికే సీఎం కేసీఆర్‌ను కోరగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గిరిజన బంధును అమలు చేసేందుకు గతంలోనే కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. స్థానిక సమస్యలుంటే తనకు నేరుగా ఫోన్ చేయొచ్చని, వ్యక్తిగతంగా కలిసినా పరిష్కరిస్తానని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తంలో సాగునీరు, తాగునీరు సమస్యలను అధిగమించామని, గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేసుకున్నామన్నారు. ఇంటింటికీ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఈ ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు దయాకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసినోళ్లనే ఆదరించాలి

- **మాయమాటలు చెప్పేటోళ్లను తరిమికొట్టాలి**
- **తెలంగాణను దేశంలో నంబర్‌వన్‌గా నిలిపిన ఘనత కేసీఆర్‌దే..**
- **అభివృద్ధిని చూసి శంకర్‌నాయక్ ఆశీర్వదించండి**
- **మంత్రి సత్యవతిరాథోడ్**

మహబూబాబాద్, నవంబర్ 16 : ఎన్నికలు అనంగనే ఓట్ల కోసం అనేక పార్టీలు వస్తాయని, ప్రజలు మాత్రం అన్నీ ఆలోచించి, అభివృద్ధి చేసినోళ్లనే ఆదరించాలని, మాయమాటలు చెప్పేటోళ్లను తరిమికొట్టాలని మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ యాళ్ల పుష్పలతారెడ్డితో కలిసి మంత్రి సత్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేశ్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... మాయమాటలతో ప్రజలను మోసంచేసేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. ఎవరికీ ఓటేస్తే రాష్ట్రం బాగుపడుతుందో ఆలోచించి వారికి మాత్రమే వేయాలని సూచించారు. దశాబ్దాల కాలంపాటు తెలంగాణను పాలించిన కాంగ్రెస్‌పార్టీ చేసిందేమీ లేదన్నారు. అనేక బలిదానాలు, పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపారనిఅన్నారు. వారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కేవలం తొమ్మిదేళ్ల కాలంలో తెలంగాణను దేశంలోనే మొదటిస్థానంలో నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దని అన్నారు. అన్ని రంగాల్లో మానుకోటను అభివృద్ధి చేసిన బానోత్ శంకర్‌నాయక్‌ను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్, కోండ్ర ఎల్లయ్య పాల్గొన్నారు.



17వ వార్డులో ప్రచారం చేస్తున్న మంత్రి సత్యవతి, నరేశ్‌రెడ్డి

# నేడు పరకాలకు సీఎం కేసీఆర్

పరకాల, నవంబర్ 16 : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పరకాలకు సీఎం కేసీఆర్ రానున్నారు. పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. సీఎం సభ కోసం పట్టణ శివారులో 12 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. సభకు సుమారు 70 వేల నుంచి లక్ష మంది బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్దఎత్తున వేదికను సిద్ధం చేస్తున్నారు. సభా స్థలం పక్కనే హెలీప్యాడ్‌ను నిర్మించారు. వాహనాల పార్కింగ్‌కు దామెర చెరువు కట్ట, పశువుల సంత, వెలంపల్లిలోని ప్రైవేట్ స్థలాన్ని నిర్వాహకులు ఎంపిక చేసి చదును చేశారు. కాగా, బహిరంగ సభకు జరుగుతున్న ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పరిశీలించి, అధికారులు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. సీపీ సీఎం సభ కోసం ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీఎం కేసీఆర్ సభ కోసం జరుగుతున్న ఏర్పాట్లు



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096.
NTW-322861

WANTED

★మీరు మీ గ్రామంలో 10th , ఇంటర్, డిగ్రీ, చదివి ఖాళీగా ఉన్నారా? ఈ అవకాశం మీసోసం. సంప్రదించండి।।
సెల్: 6281277956
NTK-322140

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565